## పదవుల కోసం పాకులాడే కాంగ్రెస్, బీజేపీ కావాలా ?

# అభివృద్ధి, సంక్షేమాల బీఆర్ఎస్ కావాలా?

- సీఎం కేసీఆర్ పాలనలో అన్ని రంగాల ప్రగతి
- స్వరాష్ట్రంలోనే వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు
- అరాచక పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- పలు సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు


సూర్యాపేట టౌన్, నవంబర్ 19 : యావత్ దేశంలోనే మరెక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో నిరంతరాయరంగా కొనసాగిస్తున్న అభివృద్ధి, సంక్షేమాల బీఆర్ఎస్ కావాలా? ఏమాత్రం అభివృద్ధి పట్టని, కేవలం పదవులే లక్ష్యంగా ఎంతటి నీచ రాజకీయాలకైనా దిగజారే కాంగ్రెస్, బీజేపీ కావాలో ప్రజలు ఆలోచించాలని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రజలను కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పాలన కొనసాగించడమే సీఎం కేసీఆర్ నాయకత్వం తమకు నేర్పిందని.. ఆ నమ్మకంతోనే ప్రజలు రెండుసార్లు బీఆర్ఎస్‌కు వేసిన ఓటుతో అభివృద్ధిలో ఎంత మార్పు జరిగిందో ప్రజలంతా కండ్లారా చూస్తున్నట్లు చెప్పారు. మరోమారు ఓటు వేసి గెలిపిస్తే రాబోయే రోజుల్లోనూ మరింత ప్రగతి సాధించుకుందామని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశాలీ, ప్రైవేట్ టీచర్స్, వ్యాపార సంఘాలు, దళిత సంఘాలు స్వచ్ఛందంగా పలు చోట్ల ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకుని మంత్రి జగదీశ్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. ఇన్నేండ్లు అడ్రస్ లేకుండా పోయి ఎన్నికలు సమీపించగానే మొసలి కన్నీరు కారుస్తూ నెరవేర్చలేని హామీలతో దోచుకునేందుకు వస్తున్న ఆయా పార్టీల నాయకులకు ప్రజలంతా



సూర్యాపేటలో నిర్వహించిన వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఏకమై తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అందరి కష్టాలు తెలిసుకుని వాటి పరిష్కారం దిశగా నిరంతర అభివృద్ధి పాలన కొనసాగిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నట్లు వెల్లడించారు. నిరంతర విద్యుత్, కృష్ణా, గోదావరి జలాలతో పుష్కలంగా తాగు, సాగు నీరు అందుతుండడంతో పంటలు సంమృద్ధిగా పండుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సస్యశ్యామలంగా మారాయని.. దాంతో వలసలు వాపస్ రావడమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వలసలు పెరగుతుండడం మన అభివృద్ధికి నిదర్శనమన్నారు. మరోమారు బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే కేసీఆర్ నాయకత్వంలో రాబోవు రోజుల్లోనూ మరింత అభివృద్ధి సాధించుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామా శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు డాక్టర్ రామ్మూర్తియాదవ్, మొరిశెట్టి శ్రీను, అప్పం శ్రీనివాస్, గండూరి ప్రకాశ్, ఉప్పల ఆనంద్, బండారు రాజా, మారిపెద్ది శ్రీను, ఆకుల లవకుశ, తోట శ్యామ్, మోత్కూరి సందీప్, సోమరాజు, దూలం నగేశ్ పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్ : భక్తి శ్రద్ధలతో చేసే ప్రతి ఒక్కరి పూజలు ఫలించాలని మంత్రి జగదీశ్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల అయ్యప్ప స్వామి దేవాలయ సమీపంలో గల ధర్మ శాస్త్ర సన్నిధిలో ఏర్పాటు చేసిన పూజలో మంత్రి పాల్గొన్నారు. మాలదారులకు అన్న ప్రసాదాలు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎదుటి వారి ఆకలి తీర్చడంలో ఎనలేని సంతృప్తి కలుగుతుందన్నారు. మాలదారులు నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో చేస్తున్న పూజలు ఫలించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గండూరి ప్రకాశ్, డాక్టర్ రామ్మూర్తియాదవ్, మొరిశెట్టి శ్రీనివాస్, దాచపల్లి శ్రీను, మద్ది శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



సూర్యాపేటలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పద్మశాలీలు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రైవేట్ టీచర్స్

## జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో వీరాచారి



వీరాచారిని సన్మానిస్తున్న కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ ప్రతాప్

బొడ్రాయిబజార్, నవంబర్ 19 : కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన 125 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత పోతుగంటి వీరాచారి పాల్గొని కవితాగానం చేశారు. ఈ సందర్భంగా వీరాచారిని కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిముండ ప్రతాప్, రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ పిల్లంగొళ్ల శ్రీలక్ష్మి, రాష్ట్ర అధికార బాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, కన్వీనర్ కొల్లి రమావతి, చిట్టే లలిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల రాకేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వన సమారాధన వేడుకలు




దురాజ్‌పల్లి విప్రహిత బ్రాహ్మణ సదన్‌లో లలితా సహస్ర నామ పారాయణంలో పాల్గొన్న మహిళలు

చివ్వెంల, నవంబర్ 19 : మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లిలో గల విప్రహిత బ్రాహ్మణ సదన్‌లో ఆదివారం స్పిరిచ్యువల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మంత్రమూర్తి మనోహర శర్మ, పుల్లాభట్ల కృష్ణమూర్తిచే మహాశివుడికి రుద్రాభిషేకం చేశారు. మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, విష్ణు నామ పారాయణం నిర్వహించారు.విశిష్ట సేవలు అందించిన బ్రాహ్మణులకు సన్మానం చేశారు. శాస్త్రీయ సంగీత కళా విభావరిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. అనంతరం కార్తిక వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో నియోగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రామ్‌ప్రసాద్‌రావు, స్పిరిచ్యువల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఆదుర్తి రామయ్య, కృష్ణమోహన్, పూర్ణచందర్‌రావు, సింగయ్య, శేషగిరిరావు, పేర్రాజు, శ్రీనివాస్‌రావు, రమేశ్‌చంద్ర, చకిలం కృష్ణకుమార్, మధుసూదన్‌రావు, ఫణికుమార్, ప్రేమ్‌సాగర్, కోటేశ్వర్‌రావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

- బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షుడు నయీమ్

పెన్‌పహాడ్, నవంబర్ 19 : అన్ని వర్గాల ప్రజలను ఆదరించి అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలుకాలని బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే నయీమ్ అన్నారు. దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు పేర్ల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో దివ్యాంగులు ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలంతా అభివృద్ధిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి



పెన్‌పహాడ్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ నయీమ్

మంత్రి జగదీశ్‌రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నేంద్ర మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : Prabhakar Reddy Koosukuntla
H.No:10-9, Lingavarigudem,
Majira-sarvel, Sarvel, Narayanpur (Mdl.),
Yadadri Bhuvangiri Dist-508253

Name of political party : BHARAT RASHTRA SAMITHI

Name of Election : GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023

Name of Constituency : 93-MUNUGODE ASSEMBLY CONSTITUENCY

1. PRABHAKAR REDDY KOOSUKUNTLA a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Spl.Magistrate, Hayathnagar, Hayathnagar, Ranga Reddy District | FIR No:534/11, Police Station Hayathnagar CC no. 110/2015 | Pending | U/s. 341, 427 and 188 IPC Allegations of Wrongful Confinement, Trespass and disobedience of an order duly promulgated by a public servant during Telangana Agitation |

(B) Details about cases of conviction for criminal offences

| SI. No. | Name of the Court | Case No and dated | Name of Court & date(s) of Order(s) | Description of Offence(s) & Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | XIV Metropolitan Magistrate, Cyberabad | CCNo:1941/2009 Cheque Dishonoured | 18.09.2012 | Simple imprisonment for one month. Appeal has been CRL RP No:100/2012 on the file of II ADJ, RR Dist Both Parties Compromised in Lokadalath and the appeal was allowed and disposed by acquitting the appellant |